

అనంతపురం/శ్రీ సత్యసాయి


తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 26 ఏప్రిల్ 2025 పేజీలు : 04


# విస్తృత సేవలు అందిస్తున్న ఆర్డిటి సేవలకు మోకాలు అడ్డుతున్న కేంద్రం

**- ఆర్డిటికీ వచ్చే విదేశీ నిధులకు కేంద్రం అనుమతి నిరాకరణ - గత మూడేళ్లుగా ఇదే తంతు - ఫలించని మాంచో ఫెర్రర్ బృందం ప్రయత్నాలు - కూటమి ప్రభుత్వం స్పందించేనా? - కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఒప్పించేనా?**





**అనంతపురం, ఏప్రిల్ 25, (ప్రభాతవార్త బ్యూరో)**

ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల్లో ఎన్నో ఏళ్లుగా అభివృద్ధి, సేవ కార్యక్రమాలను చేస్తూ వస్తున్న రూరల్ డెవలప్మెంట్ సంస్థ ( ఆర్డిటి) పై కేంద్ర ప్రభుత్వం కన్నెర్ర చేసింది. ప్రధానంగా విదేశాల్లోని వివిధ సేవా కార్యక్రమాలకు దాతలు , సంస్థలు ఇచ్చే పెద్ద ఎత్తున నిధులు ఆర్డిటికి రాకుండా గత మూడేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బ్రేకులు వేస్తోంది. వివిధ దేశాల నుంచి ఆర్డిటికీ నిధులు పంపేందుకు కేంద్రం అనుమతి నిరాకరిస్తూ వస్తోంది. ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మంచో ఫెర్రర్ నేతృత్వంలోని ఆర్డిటి బృందం, ఏఎఫ్ ఎకాలజీ డైరెక్టర్ వైవి మల్లారెడ్డి లాంటి పరువురూ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కొందరు ముఖ్య నేతలు పలు సందర్భాల్లో కేంద్రంలోని పెద్దల దృష్టికి తీసుకెళ్ళినా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ముఖ్యుల్లో మార్పు కనిపించడం లేదు. ఆర్డిటీ వ్యవస్థాపకుడు , దివంగత విన్సెంట్ ఫెర్రర్ ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలపాలిట దేవుడు. జిల్లాలో ఎన్నో గ్రామాల్లో ఆర్డిటి తరఫున తనదైన శైలిలో అభివృద్ధి కార్యక్రమాలు చేసి పేరు ప్రఖ్యాతులు గడించారు. అనంతపురం జిల్లా తో పాటు ఆంధ్ర, తెలంగాణ జిల్లాల్లో పలు ప్రాంతాల్లో ఆర్డిటి సేవ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తరిస్తూ వచ్చింది.ప్రభుత్వం చేయలేని పనులు కూడా ఆర్డిటి సంస్థ చేసి పేద మధ్య తరగతి ప్రజల హృదయాల్లో నిలిచిపోయింది. ఆర్డిటి వ్యవస్థాపకుడు విన్సెంట్ ఫెర్రర్ మనకు దూరమైన ఆర్డిటి

మిగతా 4 లో...

# చిన్న రైతులు కూడా తమ ఇళ్లల్లో కూర్చొని పండ్ల తోటలకు నీళ్లు పెట్టొచ్చు

**- ఆటోమేషన్ అనే ఈ సరికొత్త పథకానికి సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తోంది**
**- అనంతపురం జిల్లాలో ఎక్కువ హెక్టార్లకు డ్రిప్ సాకర్యం - ఏ.పీ.ఎం.ఐ.పీ.కి భారతదేశంలో రెండో స్థానం దక్కింది**
**- ఇప్పుడు పది ఎకరాలు ఉన్నా డ్రిప్ సాకర్యం వర్తిస్తుంది - ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ రఘునాథరెడ్డి వెల్లడి**







ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ రఘునాథరెడ్డి , పొలంలో అమర్చిన డ్రిప్‌ను పరిశీలిస్తున్న అధికారులు

**అనంతపురం ( సప్తగిరి సర్కిల్), ఏప్రిల్ 25, (ప్రభాతవార్త)**

గతంలో ఐదు ఎకరాల వరకే రైతులకు డ్రిప్ సౌకర్యం వర్తించేది ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం 10 ఎకరాల వరకు సబ్సిడీలతో సౌకర్యం అందించాలని నిర్ణయం తీసుకుందని, ఇది రైతులకు ఎంతో ఉపయోగమని ఏపీఎంఐపీ అనంతపురం జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ రఘునాథ్ రెడ్డి వెల్లడించారు. ఆటో మిషన్ అనే పథకం కింద పెద్ద రైతులు మాత్రమే సెల్ ఫోన్ ద్వారా మోటార్లు ఆన్ చేసే ప్రక్రియ ఉందని చిన్న రైతులు కూడా ఆటోమేషన్ కార్యక్రమం కింద ఇంట్లో కూర్చొని సెల్ ఫోన్ ద్వారా మోటార్లు ఆన్ చేసే ప్రక్రియ ను సబ్సిడీదారులతో అందించాలని ప్రభుత్వం యోచిస్తోందని ఆయన వెల్లడించారు. అనంతపురం జిల్లాలో రికార్డు స్థాయిలో రైతులకు డ్రిప్పు,స్ప్రింక్లర్లు అందించాం. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు,(ఏపీఎంఐపీ) అనంతపురం జిల్లాకు భారతదేశంలోనే గుర్తింపు వచ్చిందన్నారు. జిల్లాలో 17642 హెక్టార్లకు సంబంధించిన రైతులను అబ్ధిదారులుగా తయారు చేసి భారతదేశం మొత్తం మీద రెండో స్థానాన్ని సాధించింది అన్నారు. మొదటి స్థానం గుజరాత్ లోని బనస్కాంత జిల్లా తర్వాత రెండో స్థానంలో అనంతపురం జిల్లా నిలవడం మనందరికీ గర్వకారణంఅని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభాతవార్త కు ఇచ్చినఇంటర్వ్యూలో అనంతపురం ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ రఘునాథ్‌రెడ్డి వివిధ అభివృద్ధి కార్యక్ర మాలకు సంబంధించి పలు ప్రశ్నలకు సమాధానం ఇలా ఇచ్చారు.

**ప్రశ్న:** అనంతపురంలో ఏపీఎంఐపీ ద్వారా జిల్లా రైతాంగానికి ఉపయోగకరంగా ఉంటుందా ?

**జవాబు:** ఏపీఎంఐపీ ద్వారా రైతులకు చాలా ఉపయోగ కరమైన కార్యక్రమాలు జరుగుతున్నాయి .ఇందులో ముఖ్యంగా డ్రిప్, స్పిన్కర్స్ ఇవ్వటం ద్వారా జిల్లా రైతులు ఎంతో ప్రయోజనాన్ని పొందుతున్నారు. వేరే రాష్ట్రాల్లో డ్రిప్పుకు 25శాతం, స్ప్రింక్లర్స్‌కు 75శాతం ప్రాధాన్యతనిస్తున్నారు, కానీ మన రాష్ట్రంలో దీనికి విరుద్ధంగా డ్రిప్పుకు 75 శాతం, స్ప్రింక్లర్స్ కు 25శాతం ప్రాధాన్యతతో రైతులు ముందుకు వెళుతున్నారు.

**ప్రశ్న;** గత సంవత్సరం ( 2024 25) లో అనంతపూర్ జిల్లా నుంచి లక్ష్యం ఎంత ?ఆ సంవత్సరంలో మీరు సాధించిన ఫలితం ఎం?

**జవాబు:**2024 25 సంవత్సరానికి గాను అనంతపురం మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టుకు 18,000 హెక్టార్లను లక్ష్యంగా నిర్దేశించబడింది. ఇందులో 1762 హెక్టార్లను మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ పరిధిలోకి తీసుకురావటం జరిగింది. అ 14869 మంది రైతులకు లబ్ధిదారులుగా ప్రయోజనం పొందడం జరిగింది.

**ప్రశ్న:** అనంతపురంజిల్లాలోని అన్ని మండలాలు ఈ ప్రాజెక్టు పరిధిలోకి వచ్చి ఉన్నాయా?

**జవాబు:** అవును అనంతపురం జిల్లాలోని అన్ని మండలాలు ఈ ప్రాజెక్ట పరిధిలోకి వచ్చాయి. కారణం పలసాయం అభివృద్ధి చేసుకునే విషయంలో కానీ నీటిని ఆదా చేస్తూ సౌలభ్యంగా వినియోగించడంలో గాని వ్యవసాయ ఉత్పత్తి పెరుగుదలకు అవసరమైన ఫర్టిలైజర్ వినియోగించడం లో కానీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ చాలా అద్భుతమైన ఫలితాలను ఇస్తుంది. ఈ విషయాన్ని రైతులు అధిక సంఖ్యలో తెలుసుకున్నారు కాబట్టి అనంతపురం జిల్లాలోని మొత్తం 31 మండలాల్లోని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుంటున్నారు.

**ప్రశ్న:** గతంలో వైఎస్సార్సీపీ అధికారంలో ఉండేది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారం లో ఉంది . విధివిధానాల్లో ఏమైనా మార్పులు వచ్చాయా?లేదా? పాతవిధానాలే పాటిస్తున్నారా?

**జవాబు:** గత ప్రభుత్వానికి ఇప్పటికీ మార్పు ఉంది. గతప్రభుత్వ కాలంలో 0నుంచి 5 ఎకరాలు ఉన్న రైతుకు 90 సబ్సిడీ ఇచ్చే వాళ్ళము, ఇప్పుడు 0 నుంచి 10 ఎకరాలు ఉన్న రైతుకు కూడా 90 సబ్సిడీతో డ్రిప్స్, సింక్లర్స్ మొదలగు వాటిని ఇవ్వడం జరుగుతుంది .

**ప్రశ్న:** రైతులుచెల్లించాల్సిన డబ్బు విషయంలో బీసీ ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సంబంధించి ఏమైనా ప్రత్యేకమైన రాయతి అందిస్తున్నారా?

**జవాబు:** జిల్లాలో ఉన్న ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 సబ్సిడీతో ప్రభుత్వం వారు డ్రిప్, స్పికులర్స్ అందజేయడం జరుగుతుంది .

**ప్రశ్న:** లబ్ధిదారులను ఎంపిక చేసే విషయంలో ఏవైనా కాలయాపన జరుగుతుందా?

**జవాబు:** రైతులు ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుంటారు. తర్వాత మా సిబ్బంది సైట్ కి వెళ్లి నీటి సౌలభ్యత ఇతర విషయాలు చూసి ప్రపోసల్స్ పెట్టడం జరుగుతుంది. తరువాత కొద్దిరోజుల్లోనే జిల్లా కలెక్టర్ ద్వారా మంజూరు చేయబడుతుంది. జిల్లాకలెక్టర్ ప్రత్యేకంగా మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.

**ప్రశ్న:** ప్రాజెక్ట్‌అమలులో నిధులకొరత ఏమైనాఉందా?

**జవాబు:** ప్రాజెక్టు అమలు చేయడానికి రైతులకు కావలసిన స్ప్రింక్లర్, డ్రిప్పు పరికరాలు ఇవ్వడానికి ఎటువంటి నిధులు కోత ఏర్పడటం లేదు.

**ప్రశ్న:** డ్రిప్ ,స్పిన్కర్లు పరికరాలను సరఫరా చేయడానికి, అమర్చడానికి ఎన్ని ప్రైవేట్ కంపెనీలతో ఒప్పందం ఉందా?

**జవాబు:** 28 కంపెనీలతో సరఫరాకు, పంట పొలంలోఅమర్చడానికి ఒప్పందం ఉంది. కేవలం వీరు సరఫరా మరియు అమర్చడమే కాకుండా ఐదు సంవత్సరాలు పాటు వారికి సర్వీస్ కూడా ఇవ్వవలసి ఉంటుంది.

**ప్రశ్న:** గత సంవత్సరానికి సంబంధించిన అన్ని బిల్స్ పూర్తిస్థాయిలో క్లియర్ చేయబడ్డాయా?

**జవాబు:** కొంతమేర పెండింగ్ ఉన్నాయి, వాటిని అన్నింటిని chronological order లో క్లియర్ చేస్తూ ఉన్నారు.

**ప్రశ్న :** ఈ ప్రాజెక్టు సమర్థవంతంగా నడపడానికి సరిపడా సిబ్బంది ఉన్నారా?

**జవాబు:** తగినంత సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది. క్షేత్రస్థాయిలో రైతు సేవా కేంద్రాలు RBK, RSK, Functionaries , Geo కోఆర్డినేట్స్,లీ.వీళీ, బీవీ మొదలగువారు రైతులకు సేవలు అందిస్తున్నారు వీరితోపాటుగా తిశిదీ, నేను కూడా క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తూ రైతులకు సరఫరాలో కానీ ప్రాజెక్టు అమలు పరచడంలో గాని ఎటువంటి అవాంతరాలు తలెత్తకుండా చూసుకుంటున్నాము.

**ప్రశ్న :** ప్రస్తుతం రిజిస్టర్ అయినటువంటి అప్లికేషన్లు ఎంత సమయం లోపల మీరు క్లియర్ చేయబోతున్నారు?

**జవాబు:** ఇప్పటిదాకా రిజిస్టర్ అయిన అప్లికేషన్స్ దాదాపుగా మే 15 తారీకు కల్ల సాంక్షన్ చేయబడతాయి .

**ప్రశ్న:** రాబోయే ఖరీఫ్ కు మీకు లక్ష్యాన్ని ఇవ్వడం జరిగిందా?

**జవాబు:**ఈ ప్రాజెక్టులో Kharif, Rabhi అనే అవకాశం లేదు కారణం ఇది నిరంతరంగా కొనసాగుతూ ఉంటుంది సంవత్సరం పొడుగునా రైతులు, కావలసినవారు రిజిస్టర్ చేసుకోవచ్చు

**ప్రశ్న :** రైతును చైతన్య పరిచే విధంగా ఏమైనా కార్యక్రమాలు చేపడుతున్నారా?

**జవాబు:**రైతుకు ఎటువంటి సమస్యలు రాకుండా ఉండడానికి రైతుకు అవగాహన కల్పించడం చాలా ముఖ్యము. ఈ prosess లో సప్లై చేసిన కంపెనీలు ప్రతి Friday after sale services మొదలగు కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. అంటే ఎక్కడైనా సాంకేతికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు వాటిని ఎలా అధిగమించుకోవాలి ఎలా ఆసిడ్ క్లీన్ చేసుకోవాలి? ఫర్టిలైజర్ ను డ్రిప్స్ ద్వారా ఏ విధంగా మొక్కకు అందించవచ్చు అన్న విషయాలు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది .

**ప్రశ్న :** 2003 నుంచి ఇప్పటిదాకా మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు అమలులో ఉన్నప్పటికీ ఇంకా ఎక్కడైనా రైతులు ఈ ప్రాజెక్టుకు పట్ల వ్యతిరేకమైనటువంటి భావన వ్యక్తీకరిచ్చేటువంటి సందర్భాలు ఏవైనా చూశారా?

**జవాబు;**చాలావరకు అటువంటి పరిస్థితి లేదు ఎక్కువ శాతం రైతులు drips, స్ప్రింక్లర్స్ లను సమర్థవంతంగా ఉపయోగించుకుంటున్నారు. అక్కడక్కడ కాలువకింద నీళ్లదండిగా ఉన్నటువంటి వాళ్ళు లేదా 10 శాతం కాంట్రిబ్యూషన్ pay చేసుకోలేని వాళ్ళు కొంత వ్యతిరేకతను చూపడం జరిగినప్పటికీ, సాంకేతిక అభివృద్ధి కారణంగా వారుకూడా ఈప్రాజెక్టును సద్వినియోగ పరుచుకునే దిశగా అడుగులు వేస్తున్నారు.

**ప్రశ్న :** ఈ ప్రాజెక్టులో ఇంకా కొత్తగా ఏవైనా అంశాలు త్వరలో includ చేయబోతున్నారా?

**జవాబు:**అవును త్వరలో ఆటోమేషన్ విధానాన్ని కూడా ప్రభుత్వం ఇచ్చేటువంటి ఆలోచన చేస్తున్నారు , త్వరలో అమలవుతుంది.

**ప్రశ్న :** ఆటోమేషన్ అంటే ఏమిటీ?

**జవాబు:**రైతులు పనుల ఒత్తిడిలో ఉన్నప్పుడు దూర ప్రాంతంలో ఉన్నప్పటికీ కూడా స్ప్రింక్లర్, డ్రీప్ లను ఉపయోగించుకునే విధంగా ఏ బ్లాక్ ,ఏ లొకేషన్ నీటి లో సరఫరా జరగాలనుకుంటే అక్కడ నీటి సరఫరా జరిగే విధంగా మొబైల్ ద్వారా oprate చేసే ప్రక్రియనే ఆటోమేషన్ అంటారు. ఇంతకు మునుపు పెద్ద రైతులు ఎక్కువ హెక్టర్స్ కలిగి ఉన్నవాళ్లు దీన్ని వినియోగిస్తున్నారు. ఈ సాంకేతికతను తక్కువ extent ఉన్నటువంటి రైతులు కూడా ఉపయోగించుకునే విధంగా ప్రభుత్వం వారు దీనికి కూడా సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహించబోతున్నారు. ఇది త్వరలో అమలులోకి రాబోతుంది.

# "నాసిన్" అకాడమీ ఇండియా - భూటాన్ మధ్య మైత్రికి దోహదపడుతోంది

**- ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోంది - నాసిన అకాడమీలో కేంద్ర సహాయ మంత్రికి ఐఆర్ఎస్ టీం గౌరవ వందనం -2047 నాటికి వికసిత్ భారత్ దిశ నిర్దేశాన్ని మారుస్తుంది - గోరంట్ల మండలం పాలసముద్రం వద్ద గల "నాసిన్" అకాడమీలో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్‌చౌదరి స్పష్టం**





సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర సహాయక మంత్రి , కేంద్ర మంత్రితో పాటు సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు

**గోరంట్ల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త**

ప్రధానమంత్రి నరేంద్రమోడి నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందని కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్‌చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం గోరంట్ల మండలం పాలసముద్రం వద్ద వున్న నాసిన్ అకాడమీలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో కేంద్రమంత్రి పాల్గొన్నారు. పాలసముద్రంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ ఇన్డైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్స్ అకాడమిలో 75వ ఇండియన్ రెవిన్యూ సర్వీసెస్ (ఐఆర్ఎస్) పాసింగ్ ఔట్ పరేడ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్‌చౌదరి హాజరయ్యారు. రెండవసారి నాసిన్ అకాడమీకి వచ్చిన మంత్రి పరేడ్‌ను పరిశీలించి, ట్రైనీ ఐపీఎస్‌ల నుండి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం ట్రైనీ ఆఫీసర్లకు బంగారు పతకాలను అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి పంకజ్‌చౌదరి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడి నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, ప్రధానమంత్రి ముద్రయోజనపథకాలు ప్రవేశపెట్టిపేద బలహీనవర్గాల యువతి యువకులకు ఉపాధి కల్పించడమే ముఖ్య ఉద్దేశంగా పనిచేస్తోందన్నారు. 2047 నాటికి వికసిత భారత్ ద్వారా భారతదేశ దశ దిశా నిర్దేశాన్నిమార్చడమే ముఖ్యఉద్దేశమని పంకజ్‌చౌదరి తెలిపారు. ప్రపంచ స్థాయి వసతులు కలిగిన ఈ నాసిన్ అకాడమీలో రెండవ బ్యాచ్‌లో42 మంది అధికారులు వుండగా వీరిలో 25 మంది పురుషులు, 17మంది మహిళాఅధికారులు వున్నారు, వీరిలో రాయల్ గవర్నమెంట్ ఆఫ్ భూటాన్ చెందినవారు 5మంది అధికారులువున్నారు. రెండవ బ్యాచ్ అధికారుల పరేడ్‌కు హాజరు కావడం సంతోషంగా వుందన్నారు. మన మిత్ర దేశమైన భూటాన్ అధికారులు కూడ ఇక్కడ ట్రైనింగ్ కావడం ఇరుదేశాల మైత్రికి దోహదపడుతుందన్నారు. ప్రధానమంత్రి నరేద్రమోడి భారతదేశ అభివృద్ధి, యువత కోసం ఎన్నో ఆకర్షణీయ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. సేవాభావం, దేశభక్తితో విధులు నిర్వహించాలన్న ప్రధాని మోడి భావనను మనసులో వుంచుకుని తమ తమ విధుల్లో ప్రతిభ చాటాలన్నారు. పాలసముద్రంలోని ఈ అకాడమీ నిర్వహణలో ఛైర్మన్ సంజయ్‌కుమార్ అగర్వాల్, డైరెక్టర్ జనరల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం యొక్క పాత్ర కీలకమన్నారు. భవిష్యత్తులో మరింత మంది సమర్థత కలిగిన అధికారులు దేశ సేవ చేయడం కోసం ఈ అకాడమీ నుండే రావడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబిఐసి బోర్డు మెంబర్ అరుణ, నారాయణగుప్త, తదితరులు పాల్గొన్నారు.

# 15వేల కోట్లతో మడకశిరలో పరిశ్రమలు..!

## - సోలార్ హబ్ గా మడకశిర ప్రాంతం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,

**మడకశిర టౌన్ ఏప్రిల్ 25 ప్రభాతవార్త**

మడకశిర ప్రాంతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించిన సందర్భంగా ఇచ్చిన హామీమేరకు 7,500 కోట్ల రూపాయలతో సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు జీవో నెంబర్ :39 ని విడుదల చేశారని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు, శుక్రవారం పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ మడకశిర మండలంలో హరే సముద్రం,కల్లుమరి ,వైబిహల్లి తదితర ప్రాంతాల్లో 10, వేల ఎకరాల్లో 7,500 కోట్లతో నయాన కంపెనీ వారు సోలార్ ప్రాజెక్టుకు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు, ఒక ఎకరాకు 31 వేల రూపాయలు ప్రకారం లీచ్ ద్వారా సోలార్ ప్రాజెక్టు పరిశ్రమల కంపెనీ వారు రైతుల భూమిని లీజుకు తీనుకుంటున్నట్లు తెలిపారు, నియోజకవర్గంలో జింకల బెడత ఎక్కువ ఉండడంతో చాలామంది రైతులు పంట సాగు చేసేవారు కాదని పరిశ్రమలు రావడం వల్ల రైతులకు పెట్టుబడి లేకుండా ఆదాయం రాబోతుందన్నారు, అదేవిధంగా గుడిబండ మండలంలో 20 వేల ఎకరాల్లో టాటా కంపెనీ సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు టాటా కంపెనీ వారు ముందుకు వచ్చారన్నారు , మొత్తం పదైదు వేల కోట్ల రూపాయలతో ఈ ప్రాంతంలో సోలార్ ప్రాజెక్టులు రాబోతున్నాయని అదే విధంగా ఆర్,అనంతపురం వద్ద మందు గుండు సామాగ్రి పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు , దీంతో7,500 వందల మంది నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు లభించునున్నట్లు వారు తెలిపారు, నియోజకవర్గంలో 40 వేల మంది ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లారని ఎన్నికల సందర్భంగా వారికి ఇచ్చిన హామీ మేరకు వారందరిని వెనక్కి రప్పించి స్థానికంగా వారికి ఉపాధి కల్పించడమే మా కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు, 30 సంవత్సరాల పాటు రైతుల భూమిని లీజుకు తీసుకోవడం వల్ల రైతులకు కూడా ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు, మడకశిర ప్రాంతంలోని ఐదువేల మెగా యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి కాబోతుందని సంతోషం వ్యక్తం చేశారు, సీఎం చంద్రబాబు చిత్తశుద్ధితో మడకశిర నియోజకవర్గ ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు కృషి చేశారన్నారు ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు, పరిశ్రమల శాఖ మంత్రులకు ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి నియోజకవర్గ ప్రజల తరఫున వారికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్‌లు లక్ష్మీనారాయణ, దాసిరెడ్డి, మద్దనకుంటప్ప, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గురుమూర్తి,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హిందూపురానికి రూ. 92.50 కోట్లకు సీఎం ఓకే

## మరో రూ. 136 కోట్లకు ప్రతిపాదనలు

**హిందూపురం ఏప్రిల్ 25 ప్రభాతవార్త**

హిందూపురం పట్టణంలో కొత్తగా రోడ్లు, డ్రైనేజీలు, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు కోసం రూ. 92.50 కోట్లతో రూపొందించిన ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పీఏ వీరయ్య, రాజకీయ కార్యదర్శి శ్రీనివాస్ రావు సెక్రటేరియట్ కార్యాలయం వెళ్లి ముఖ్యమంత్రిని వెళ్లి కలిశారు. కొన్ని నెలలుగా ఈ నిధుల కేటాయింపు ఫైనాన్స్ విభాగంలో పెండింగ్లో ఉండగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు తర్వాత ముఖ్యమంత్రికి ఫోన్‌చేసి మాట్లాడినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ఆదేశాలతో తాము వెళ్లి సీఎంను కలిసినట్లు వారు వెల్లడించారు. రెండు మూడు రోజుల్లో నిధుల విడుదల జీవో విడుదలవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అదేవిధంగా అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్స్ (యుఐడిఎఫ్) కింద రూ. 136కోట్ల నిధులతో కొత్తగా రూపొందించిన ప్రతిపాదనలను ముఖ్యమంత్రి దృష్టికితీసుకెళ్లారు. ఈనిధులతో పట్టణంలో నెట్‌సరఫరా మెరుగుపరిచేందుకు గొల్లపల్లినుంచి అవసరమైనచోట పైప్‌లైన్‌లు, భారీఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మాణం మొదలగుపనులుచేపట్టనున్నట్టు చెప్పారు. మరోవైపు మడకశిర బ్రాంచ్ కెనాల్ వెడల్పు చేయడం, చిలమత్తూరు వద్ద హంద్రీనీవా ఎత్తిపోతల పథకం నిధులు మంజూరు అంశాలను కూడా పరిశీలించాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు.




సీఎంకు వివరిస్తున్న పీఏ వీరయ్య, శ్రీనివాసరావు

# బిటిపికి పూర్వ వైభవం తెస్తాం

**- రైతు జీవితాల్లో వెలుగులు నింపుతాం - బిటిపి రైతులకు ప్రభుత్వ విప్ కాలవ భరోసా**

**గుమ్మఘట్ట ఏప్రిల్ 25 ప్రభాత వార్త**

భైరవానితిప్ప ప్రాజెక్టుకు క్రిష్ణ జలాలతో పూర్వ వైభవం తీసుకొస్తామని రైతాంగానికి ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు భరోసా ఇచ్చారు. బిటిపి కింద ప్రస్తుత సీజన్లో సాగైన పంట పొలాలను శుక్రవారం ఆయన సందర్శించారు. చేతికొచ్చిన వరి పంటను పరిశీలించి దిగుబడిపై సంబంధిత రైతులతో ముచ్చటించారు. ఏకరాపై 45 50 బస్తాల ధాన్యం రావచ్చని రైతులు వివరించారు. ఈసారి చివరి ఆయకట్టు వరకు నీటిని తీసుకెళ్లడం జరిగిందని, సాగుదారులు ఆనందంగా ఉన్నారని ఎమ్మెల్యే కాలవ వెల్లడించారు. 1960 70 ప్రాంతంలో ఏటా బిటిపి కింద దాదాపు 16వేల ఏకరాలకుపైగా సాగైయ్యేదన్నారు. ఆతరువాత వర్షాభావ పరిస్థితులు, ఇతరత్రా కారణాలతో ప్రాజెక్టులో నీటి లభ్యత తగ్గుతూ వచ్చిందన్నారు. క్రమంగా సాగు విస్తీర్ణం ఏటా కుచించుకుపోతొందన్నారు. గత 15 ఎల్లానుండి పరిస్థితిమరింత దారుణంగా మారిందన్నారు. సాగు నీరందక బీడు భూములు దర్శనమిస్తున్నాయన్నారు. పంటల్లేక రైతులు, వ్యవసాయ కూలీలు వలస వెళ్లే పరిస్థితి వచ్చిందన్నారు. బిటిపి పరివాహక ప్రాంతం నుండి నీటి లభ్యత తగ్గిపోతున్న విషయాన్ని 201419 మధ్య ముఖ్య మంత్రి చంద్రబాబు దృషికి తీసుకెళ్లామన్నారు. హంద్రీ నీవా నుండి క్రిష్ణ జలాల తరలింపు ద్వారా సమస్యకు పరిష్కారించాలని కోరామన్నారు. రైతు సమస్యలను ఆయన విశాల హృదయంతో ఆలోచించి జీడిపల్లి నుండి క్రిష్ణజలాల తరలింపుకుఆమోదముద్ర వేశారన్నారు. 2018లో రూ.968 కోట్ల వ్యయంతో బడ్జెట్ ఆమోదింపజేసుకుని పనులు ప్రారంభించామన్నారు. గత టిడిపిపాలనలోనే 25 నుండి30 వరకు పనులు పూర్తిచేయగా ఆ తరువాత అధికారంలోకి వచ్చిన జగన్ బూటకపు హామీలతో ఐదేళ్ల తట్టెడు మట్టికూడా ఎత్తికుండా కాలయాపన చేశారన్నారు. తాజాగా చంద్రబాబు న్యాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్ళీ పనులు ప్రారంభించడం జరుగుతోందన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలో 114 చెరువులకు, రాయదుర్గం నియోజకవర్గంలో బిటిపికి నీరందించే ఈ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారన్నారు. చంద్రబాబు నెమకల్లు పర్యటనలో ఈ అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్ళినట్లు వివరించారు. తనతో పాటు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పలుమార్లు ప్రాజెక్టు గురించి ముఖ్యమంత్రికి విన్నవించామన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లోపు మిగిలిన పనులు పూర్తిచేసి బిటిపికి క్రిష్ణ జలాలు తీసుకొస్తామని హామీ ఇచ్చారు. రైతులు ప్రభుత్వం పై పెట్టుకున్న నమ్మకాన్ని ఆచరణలో నిజం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గిరి మల్లప్ప క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సారన్న కలుగోడు టిడిపి నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వరిపంట పొలాలను పరిశీలిస్తున్న దృశ్యం

02ATP27_02ATP27.qxd 25-04-2025 PM 10:38 Page 1



## మల్లేశ్వర ఆలయానికి భద్రత కరువు ?

**కంబదూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**



కంబదూరు కమల మల్లేశ్వర స్వామి ఆలయం

కంబదూరు మండల కేంద్రం లోనీ పురాతన మల్లేశ్వర స్వామి ఆలయం పరిధి లో చాలా సంవత్సరాల నుంచి భారత పురవస్తు శాఖ ఆధ్వర్యంలో వనిచేనస్తన్న కాంట్రాక్టు ఉద్యోగులు 25 రోజుల నుంచి విధులకు దూరంగా ఉండడంతో రాజులు కాలం నాటి నిర్మితమైన మల్లేశ్వర స్వామి ఆలయానికి సెక్యూరిటీ సమస్య తలెత్తుతుంది. కాంట్రాక్ట్ ఉద్యోగులు తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోర్టుకు వెళ్లడంతో పురావస్తు శాఖ అధికారులు వారిని విధులకు దూరంగా ఉంచినట్లు తెలుస్తుంది. అప్పటినుంచి ఆలయ ఆవరణాన్ని శుభ్రం చేసేవారు లేక చెత్తాచెదారంతో పేరుకుపోయి ఆలయ పరిసర ప్రాంతాలలో అపరిశుభ్రత నెలకొంది. భారత పురావస్తు శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ ఆలయానికి గతంలో దేవాదాయ శాఖ తరపున ఒకరు పురావస్తు శాఖ తరపున మరొకరు రాత్రి సమయంలో ఆలయానికి కాపలా ఉండేవారు. అయితే పురావస్తు శాఖ కాంట్రాక్ట్ ఉద్యోగులు గత కొద్దిరోజుల నుంచి విధులకు దూరంగా ఉండటంతో మల్లేశ్వర ఆలయానికి భద్రత కరువైందని భక్తులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతానికి మల్లేశ్వర ఆలయానికి రాత్రి సమయంలో ఒకరుమాత్రమే కాపలాఉండగా సెక్యూరిటీనీ పెంచాలని భక్తులు అధికారులను వేడుకుంటున్నారు. అధికార యంత్రాంగం ఆలయ పరిరక్షణ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివరణ అడిగేందుకు పురావస్తు శాఖ అధికారులకు వార్తా విలేకరి ఫోన్ చేయగా వారు అందుబాటులోకి రాలేదు. ఇదిలా ఉంటే ఆలయానికి కూతురు వేటు దూరంలో గురువారం మధ్యాహ్నం చోరీ జరగడం గమనార్హం. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఆలయానికి పోలీస్ శాఖ తరుపున సెక్యూరిటీనీ ఏర్పాటుచేయాలని భక్తులు కోరుకుంటున్నారు.

## మామిడి రైతులకు హార్టికల్చర్ అధికారులు అవగాహన

**బ్రహ్మసముద్రం ఏప్రిల్ 25 ప్రభాతవార్త**



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఆర్టికల్చర్ అధికారి

బ్రహ్మసముద్రం మండలం తీటకల్లు గ్రామం నందు మామిడి లో తామరపురుగుల నివారణ సస్య రక్షణ చర్యలపై, డా. టీ. రామయ్య (ఎంటమాలజీ ప్రొఫెసర్) అనంతరాజాపేట. వారు క్షేత్ర స్థాయిలో పర్యటించారు. మామిడిలో తీసుకోవాల్సిన సస్య రక్షణ చర్యల గురించి వివరిస్తూ తామర పురుగు నివారణకు అసిపేట్ 1గ్రా లీటరు నీటికి మరియు పురుగు ఉధృతి కొనసాగితే 1520 రోజుల తర్వాత పిప్రోనిల్ 2 లీటరు నీటికీ మరియు ఇంకనూ నష్టం కొనసాగితే స్పైనోసాడ్ 0.3 కలిపి లీటరు నీటికి పిచికారీ చేయాలి కానుగ సోప్ ( పొంగామియా సోప్ ) 7.5 గ్రాచొప్పున లీటరునీటికి కలిపిపిచికారీ చేయాలనీ రైతులకు సూచించారు. పైన తెలిపిన విదంగా జాగ్రత్తలు పాటిస్తూ మామిడి పంటను కాపాడుకోవాలిసింది డాక్టర్ రామయ్య రైతులకు సూచించారు..ఇందులో ఉద్యానా అధికారి కృష్ణ తేజ, RSK అధికారులు, మామిడి రైతులు పాల్గొన్నారు.

## దండు కారెగౌడ్ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన బిజెపి నాయకులు

**బ్రహ్మసముద్రం ఏప్రిల్ 25 ప్రభాతవార్త**



దండు కరే గౌడు పార్థివదేహానికి పూలమాల వేస్తున్న బిజెపి నాయకులు

బ్రహ్మసముద్రం మండలం బిజెపి మాజీ మండల అధ్యక్షుడు సీనియర్ నాయకులు ఎస్ కోనాపురం దండు క్రరే గౌడ్ గారి అంతక్రియ లకు హాజరై ఆయన భౌతిక కాయానికి పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించిన కళ్యాణ్ దుర్గం అసెంబ్లీ బిజెపి నాయకులు ఈ సందర్భంగా కళ్యాణ్ దుర్గం బిజెపి నాయకులు మాట్లాడుతూ దండు కరే గౌడ్ గారు మరణించడం పార్టీకి తీరని లోటు అని ఆయన ఆయన నిజాయితీగా నిస్వార్ధంగా పార్టీ అభివృద్ధి కోసం కృషిచేసి మండలంలో భారతీయ జనతా పార్టీని ఒక్క స్థాయికి తెచ్చిన నాయకుడని కొనియాడారు. దండుక్రరేగౌడు మరణాన్నిపార్టీ జీర్ణించుకోలేక పోతుందని ఆయనకుటుంబానికి పార్టీఎల్లవేళలా అండగాఉంటుందని ఆయన ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆయనకుసద్గతి ప్రాప్తి కలగాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ముప్పూరి దేవరాజ్ అనంతపురం పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే ఆదినారాయణ బ్రహ్మసముద్రం మండల అధ్యక్షులు గుడిసె పాతన్న సీనియర్ నాయకులు చెక్కా సుబ్రహ్మణ్యం పాల బండ్ల ఆంజనేయులు మండల అధ్యక్షుడు నాగరాజ్ కళ్యాణదుర్గం రూరల్ మండల అధ్యక్షులు కామక్కపల్లి సుబ్రహ్మణ్యం కుందుర్పి మండల అధ్యక్షులు శివశంకర్ సీనియర్ నాయకులు రామకృష్ణ మళ్ళీ సెట్టూరు మండలం సీనియర్ నాయకులు రీ.వెంకటరమణ స్వామి సురేష్ హరి మల్లికార్జున పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పది ఫలితాల్లో నారాయణ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

**రెండవ సంవత్సరంకూడా 100 శాతం ఉత్తీర్ణత**

**28 మంది విద్యార్థులకు గాను 11 మందికి 500 పైగా మార్కులు**

**కళ్యాణదుర్గం రూరల్ ఏప్రిల్ 24 ప్రభాతవార్త**

పట్టణంలోని నారాయణ పబ్లిక్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు తరుణేశ్వర్ గాలి తాజాగా విడుదలైన 10 వ తరగతి ఫలితాలలో ప్రభంజనం సృష్టించిన కళ్యాణదుర్గం నారాయణ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించడం ఒక్క నారాయణ పాఠశాలకే స్వాధ్య.వరుస విజయ పరంపరతో కళ్యాణదుర్గంలో 100 ఉత్తీర్ణత సాధించిన ఘనత మననారాయణ పాఠశాలకే సాధ్యం అనడంలో అతిశయోక్తి లేదు అంటూ అనంతపురం జిల్లా నారాయణ పాఠశాలల ఏజీఎం వి రామకృష్ణ ఆపాఠశాలలో 586/600మార్కులు సాధించిన తరుణేశ్వర్‌ని ప్రసంశించారని ఆపాఠశాల ప్రిన్సిపాల్‌హిదాయతుల్లా తెలియచేయడం జరిగింది.

## ఉగ్రదాడిని నిరసిస్తూ కొవ్వొత్తులతో ర్యాలీ

**కళ్యాణదుర్గం ఏప్రిల్ 25 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం పట్టణంలో శుక్రవారం రాత్రి యుటిఎఫ్ ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం జోనల్ శాఖ, సిఐటియు సంయుక్త ఆధ్వర్యంలో టీ సర్కిల్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని పాల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. దేశంలో ఉన్న హిందూ ముస్లింలు ఐక్యంగా ఉండాలని దేశము పాకిస్తాన్ చేసే కవ్వింపు చర్యలకు బెదరకుండా, ఐక్యతను విడనాడకుండా భవిష్యత్తులో మనమంతా ఐక్యంగా ఉంటూ పొరుగు దేశానికి బుద్ధి చెప్పాలని, అలాగే భారతదేశం తీసుకునే అన్ని చర్యలకు మద్దతు ఇస్తున్నామని తెలిపారు. అలాగే ఉగ్రవాదుల్ని ఏ రూపంలో ఉన్న దాన్ని తుదముట్టించాలని కూకట్వేళ్లతో పేకలించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఈశ్వరయ్య ,జిల్లా కౌన్సిలర్ అర్జున్,అబ్దుల్ వహాబ్ ఖాన్,జనవిజ్ఞాన వేదిక జిల్లా కన్వీనర్ చిత్తప్ప,సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి అచ్యుత్ ప్రసాద్,అంగనవాడీ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి పాతక్క, యూటిఎఫ్ సీనియన్ నాయకులు రాజన్న, తిప్పేస్వామి, బద్దేనాయక్ ఓబులేష్,తిమ్మప్ప, సన్ని, రామాంజినేయులు, రాము, చిరంజీవి, అబ్దుల్ కరీం, శ్రీనివాసులు,వెంకటేశులు,తిరుపాల్ నాయక్, కదిరప్ప,వెంకటేశులు,మహేష్,సంపత్ గురుజీ, సిఐటియూ నాయకులు వన్నూరుస్వామి, ఈశ్వర్ ,తిమ్మప్ప,తులసి ,తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ

**కణేకల్లు, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:**



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబిస్తున్న ప్రభుత్వ విప్ కాలవ

కణేకల్లు మండల కేంద్రంలోని కోఆపరేటివ్ సొసైటి ఆంధ్ర బ్యాంక్ నందు శుక్రవారం ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చేతుల మీదుగా వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం నందు రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ కణేకల్లు మండలంలోని రైతులు గతంలో వరి ధాన్యాన్ని అమ్ముకోవాలంటే నానా తంటాలు పడేవారు. వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన రాకీయ లబ్ది కోసమే వాటిని ఉపయోగించేవారు, గోతాలు ఇవ్వడంలోనూ రాజకీయాలు లారీలు లోడ్ చేయడంలోను రాజకీయాలు డబ్బులు వచ్చే వరకు రాజకీయాలు ఇలా రైతులు చాలా ఇబ్బందిపడ్డారన్నారు. రైతులకు అండగా ఉండాలని ఉద్దేశంతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రైతు పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా వరి ధర బయట మార్కెట్లో రూ.1800 ఉండగా ప్రభుత్వమే రూ.2320కి కొనుగోలు చేస్తూ రైతుకు చేదోడుగా నిలిచిందన్నారు. రైతులు వ్యవసాయంలో అవస్థలు పడితే చేయూత అందించే విధంగా ప్రభుత్వాలు ఉండాలన్నారు. ఎక్కడ రైతుకు ఒక్క రూపాయి కూడా బాధపడకుండా రైతుల ఖాతాలోకి డబ్బులు పడే విధంగా రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తారన్నారు. వరి మద్దతు ధర బయట రూ.1800మార్కెట్లో ఉంటే రూ.2320కి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతు పండించిన వరి వర్షాలకు కోత కోసి స్టాకు పెట్టాలంటే ఇబ్బందులు ఉండేవని వాటిని గమనించి బయట మార్కెట్లో దళారుచేత రైతులు మోసపోకుండా ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జయ రమేష్‌రెడ్డి, డిఎం సివిల్ సర్వే ప్రసాద్‌రెడ్డి, నరల్ మేనేజర్ సివిల్ డిపార్మెంట్ జిల్లా ఉమామహేశ్వరి, జిడిఏ ఆర్డీఓ వసంతబాబు, తహాసీల్దార్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షిలో మలేరియాపై అవగాహన

**లేపాక్షి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త**



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రమైన లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకటచిరంజీవి ఆధ్వర్యంలో లేపాక్షి గ్రామంలో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి నంది విగ్రహం బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా "మలేరియా అంతం మనతోనే" అన్న నినాదంతో మలేరియా జ్వరం వల్ల కలిగే నష్టాలు, నివారణ, నిర్మూలన చర్యలతో పాటు పరిసరాల పరిశుభ్రత గురించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సీతామాలక్ష్మి. ఎంపిహెచ్ఓ సుబ్రహ్మణ్యం, పిహెచ్ఎన్ భాగ్యలక్ష్మి, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు పులమతి విద్యార్థిని ఎంపిక

**లేపాక్షి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త**



జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని వర్ష

మండలంలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సి.వర్ష జాతీయస్థాయి ఎస్‌జిఎఫ్ అండర్-14 రాష్ట్ర ఫుట్‌బాల్ జట్టుకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు, పిఈటి రామాంజనేయులు తెలిపారు. ఈ పోటీలు మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో ఈనెల 26 నుండి 30 వరకు జరుగుతాయన్నారు. హిందూపురంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లా జట్టు విజేతగా నిలవడంతో కీలకపాత్ర పోషించిందని అదేవిధంగా జాతీయ జట్టులో చోటు సంపాదించుకుందన్నారు. జాతీయ స్థాయికి ఎంపికపట్ల ఉపాధ్యాయులు, సర్పంచు అశ్వర్థప్ప, పాఠశాల కమిటీ చైర్మన్ నరసింహమూర్తి, తదితరులు విద్యార్థిని అభినందించారు.

## వైకాపా సీనియర్ నాయకుడు మృతి

**లేపాక్షి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త**



నివాళులు అర్పిస్తున్న వేణురెడ్డి

మండలంలోని కంచిసముద్రం గ్రామంలో వైకాపా సీనియర్ నాయకుడు రెడ్డివారి గంగిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వేణురెడ్డి, లేపాక్షి మండల ఉపాధ్యక్షుడు అంజనరెడ్డి, మండల కన్వీనర్ నిస్సార్‌లు కంచిసముద్రం గ్రామానికి చేరుకుని గంగిరెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి వైసిపి అండగా వుంటుందని వారు భరోసా కల్పించారు. వారి వెంట చౌడిరెడ్డి, గంగిరెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## నింబగల్లులో తాగునీటి పైప్‌లైన్‌కు మరమ్మతులు

**-తాగునీరు కలుషితం కాకుండా ఆర్‌డబ్ల్యూఎస్ చర్యలు**

**ఉరవకొండ, ఏప్రిల్ 25 ప్రభాతవార్త**




నింబగల్లు వద్ద తాగునీటి పైప్‌లైన్‌కు మరమ్మతులు చేస్తున్న కార్మికులు

మండల పరిధిలోని నింబగల్లు గ్రామంలో తాగునీటి పైప్‌లైన్‌కు మరమ్మతులు పూర్తీ అయ్యాయి. 'వార్త'లో శుక్రవారం "నింబగల్లులో పైప్‌లైన్ లీకేజీతో కలుషితమవుతున్న తాగు నీరు..!" అన్న శీర్షికన ప్రత్యేక కథనం వెలువడటంతో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు స్పందించారు. సీపీడబ్ల్యూ స్కీమ్ సిబ్బందిని పురమాయించి పైప్‌లైన్‌కు మరమ్మతులు చేసి నీరు మురుగునీటితో కలుషితం కాకుండా చర్యలు చేపట్టారు. సిబ్బందిని సమన్వయంచేసి తాగునీటి సరఫరా కూడా క్రమం తప్పకుండా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



పైప్‌లైన్‌కు మరమ్మతులు చేసిన దృశ్యం

## ఉగ్రవాద దాడిపై కొవ్వొత్తుల ర్యాలీ



ఉగ్రవాదంకు వ్యతిరేకంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు

**డి.హీరేహాళ్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:**

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప ఆధ్వర్యంలో కుల, మత, రాజకీయాల కతీతంగా ఉగ్రవాదుల దాడికి వ్యతిరేకంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం సాయంకాలం రాయదుర్గం పట్టణంలోని వినాయక కూడలి నుండి లక్ష్మిబజార్ వరకు ర్యాలీ కొనసాగింది. వాల్మీకి సంఘం అధ్యక్షులు ఆ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, కోశాధికారి నాయకుల బండి చంద్రశేఖర్, న్యాయ సలహాదారులు న్యాయవాధి రవిచంద్ర, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, ఉప కోశాధికారి పైతోట రఘు, ఏపిటిఎఫ్ ప్రతినిధి ఉపాధ్యాయులు తలారి రామాంజినేయులు ఇతర సంఘాల ప్రతినిధులతో కలిసి ర్యాలీ నిర్వహించి ఉగ్రవాదుల దాడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలో వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి క్రిష్టప్ప మాట్లాడుతూ ఉగ్రవాదులు అందమైన కాశ్మీర్‌ను రక్తసిక్తం చేసి బయోత్సావం సృష్టించడం హేయమైన చర్యఅని ఆయన విమర్శించారు. ఉగ్రవాదం అంతమొదించే వరకు వివిధ పద్దతుల్లో పోరాటాలు సాగించాలని, ఉగ్రవాదంతో దేశానికి అన్ని విధాల ష్టమని ప్రతి ఒక్కరు ఉగ్రవాదం అణిచివేతకు భారత పౌరులుగా భారత ప్రభుత్వానికి సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఉగ్రదాడితో అందాల కాశ్మీర్ పర్యాటక స్థలంలో నేడు ఎంతో మంది జీవనోపాధి కోల్పోయారని దిన కూలీలుగా జీవనం సాగిస్తున్న పౌరులు జీవనోపాధిలేక అష్టకష్టాలు పడాల్సిన అవసరం ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమసేవా సమితి సభ్యులతోపాటు ఆయా సంఘాల ప్రతినిధులు , లక్ష్మిబజార్ లక్ష్మినారాయణ హమాలి యూనియన్ సభ్యులు, పైగేరి హమాలి యూనియన్ సభ్యులు కొవ్వొత్తుల ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జోనల్ మహాసభలో పాల్గొన్న మడకశిర డిపో నాయకులు

**అమరాపురం ఏప్రిల్ 25 ప్రభాతవార్త**



నాయకులను సన్మానం చేసిన దృశ్యం

పుట్టపర్తి సాయి ఆరామం ఫంక్షన్స్ హాల్లో శుక్రవారం జరిగినఏపీ పి టి డి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ జోనల్ మహాసభల్లో మడకశిర డిపో నాయకులు రామకృష్ణ ,ముద్దప్ప ,శంకర్ నాయక్ ,పురుషోత్తం, జయసింహ తదితరులు పాల్గొన్నారు. ఈ జోనల్‌మహాసభల్లో చెన్నారెడ్డిని జోనల్ సెక్రెటరీగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అలాగే వినోద్‌ని జోనల్ ప్రెసిడెంట్ గా ఎన్నుకున్నారు. ఈ మహాసభ పుట్టపర్తి కేంద్రంలో జరిగిన ఈ మహాసభలో ఎనిమిది జిల్లాల ఎంఎంయూఏనాయకులు పాల్గొన్నట్లు మడకశిర డిపోనాయకులు తెలిపారు.

## పుట్టపర్తిలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నా

**జూనియర్ సివిల్ జడ్జి రాకేష్**

**పుట్టపర్తి టౌన్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**



జడ్జిను సన్మానిస్తున్న న్యాయవాదులు

పుట్టపర్తి లో జూనియర్ సివిల్ జడ్జి గా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు జూనియర్ సివిల్ జడ్జి రాకేష్ సంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం పుట్టపర్తి కోర్టు ప్రాంగణంలో పెనుకొండ కు బదిలీ పై వెళ్తున్న జూనియర్ సివిల్ జడ్జికి పుట్టపర్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రధానంగా బార్ మరియు బెంచ్ మధ్య సమన్వయం తో విధులను నిర్వర్తించి అందరి మన్ననలు పొందారని న్యాయవాదులు కితాబు నిచ్చారు. అనంతరం జడ్జి రాకేష్ ప్రసంగిస్తూ మూడేళ్ల పాటు యిక్కడ పనిచేయడం తనకు జీవితంలో తీపిగుర్తుగా మిగులుతుందన్నారు.చిన్న పాటి సమస్యను కానీ ఫిర్యాదును కానీ యిక్కడ తనకు ఎదురు కాలేదన్నారు. రాష్ట్రములో పుట్టపర్తి బెస్ట్‌బార్ అని ప్రశంసలు కురిపించారు. ప్రశాంతవా తావరణంలో యిక్కడవిధులను కొనసాగించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో న్యాయవాదులు తనకు సహకారం అందించారన్నారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జికి న్యాయవాదులు దుష్యాలువతో పాటు జ్ఞాపికలు తో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈకార్యక్రమం లో బార్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి, ఏపిపి రాజేంద్ర ప్రసాద్. న్యాయవాదులు రాజేంద్ర ప్రసాద్‌రెడ్డి,నాగమల్లిరెడ్డి, నిదిమామిడి శ్రీనివాసులు, లెక్కల యదుభూషన్, చల్లా శేఖర్,వెంకట రమనప్ప, ఇందిర, రాజగోపాల్ ,అతవూరు రహమాన్,ప్రసాద్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## మలేరియా నిర్మూలన మనతోనే అంతం....

**రాయదుర్గం రూరల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:**



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న మలేరియా అధికారులు, సిబ్బంది

మలేరియా నిర్మూలన మనందరి బాధ్యతననీ ప్రజల భాగస్వామ్యం తో మలేరియా ముగింపు అని మలేరియా నిర్మూలనకు ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ తీసుకోవాలని కణేకల్లు యూపిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ జస్వంత్, ఆరోగ్య విద్యాబోధకులు లక్ష్మినారాయణ, మలేరియా సబ్‌యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్‌లు తెలియజేశారు. శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని 17వ వార్డు, వడ్డే కాలనీలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడ ఎనాపిలస్ దోమ కాటు వల్ల వచ్చే మలేరియా కేవలం జ్వరం, చలి, తలనొప్పి వంటి లక్షణాలతోనే కాకుండా, గుండె ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుందన్నారు. ఇది రక్తనాళాల వాపు, రక్తం గడ్డకట్టడం, రక్తహీనత, మరియు గుండె సంబంధిత సమస్యలకు దారి తీస్తుందని, ప్రతిఒక్కరు అప్రమత్తత అవగాహన కలిగిఉండాలన్నారు. డాక్టర్ సూచించిన మందులను సమాయానికి తీసుకోవడం, శరీరానికి తగిన విశ్రాంతి ఇవ్వడం, ద్రవాలను తగినంత గా తీసుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా వారానికి ఒకసారి పారబోసి ఆరబెట్టు కోవాలన్నారు. నీటి మీద మూతలు బిగించుకోవాలన్నారు. కూలర్లు ట్రేలో నీరు ఎప్పటికప్పుడు మార్చాలన్నారు. ఇంటి కిటికిలకు మెష్‌లు బిగించు కోవాలని సాయంత్రం వేపాకు పొగ వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శాంతకుమారి, శానిటేషన్ సెక్రెటరి ఒంకార్, హెల్త్ సెక్రెటరీలు ప్రమీల, శోభా నళిని, రూప, ఆషా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## పహాల్గాం లో అమాయక పర్యాటకులపై ఉగ్రదాడి పిరికిపంద చర్య

**మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**

**పుట్టపర్తి టౌన్ ఏప్రిల్ 25 ప్రభాతవార్త**



మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గాం పర్యాటక ప్రాంతంలో అమాయక పర్యాటకులపై ఉగ్రదాడులకు పాల్పడడం అత్యంత పిరికిపంద చర్య అని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జ్ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అభివర్ణించారు. అమాయక పర్యాటకులను ఉగ్రవాదులు అత్యంత కిరాతకంగా కాల్చి చంపడం ఉన్మాదుల చర్యగా పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలతో భారత ప్రజల సమైక్యతను ధైర్యాన్ని దెబ్బతీయలేదని అన్నారు. ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాద సంస్థలపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని దేశ యావత్తు ప్రజలు కోరుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన నెల్లూరు జిల్లా కావలి పట్టణానికి చెందిన సోమిశెట్టి మధుసూదన్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆకుటుంబంతోపాటు మిగతా రాష్ట్రాల్లో ఉగ్ర దాడిలో మరణించిన బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కోట్లాది మంది భారత ప్రజలు వారి కుటుంబాల వెంట అండగా ఉంటారని తెలిపారు. దాడిలో మరణించిన బాధిత కుటుంబాలకు మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆ దేవున్ని కోరుకున్నట్లు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు.

## వ్యవసాయం చేసే రైతులకు 300 ట్రాన్స్ ఫార్మర్ లు ..!



రైతులకు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,

**మడకశిర టౌన్ ఏప్రిల్ 25 ప్రభాతవార్త,**

నియోజకవర్గంలో వ్యవసాయం చేసి బాగా పంటలు పండించి రైతు కుటుంబాలు బాగా అభివృద్ధి చెందాలని లక్ష్యంతో రైతే రాజు కావాలన్నా ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు వ్యవసాయం చేసే రైతులకు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు పేర్కొన్నారు, శుక్రవారం, పట్టణంలోని విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయంలో మడకశిర నియోజకవర్గ వ్యవసాయరైతు లకు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ల చేతుల మీదుగా రైతులకు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను పంపిణీ చేశారు, ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామిలు మాట్లాడుతూ: పార్టీలకు, అతీతంగా వ్యవసాయ చేసి రైతులకు సీనియారిటీ ప్రాతిపదికన ప్రతి ఒక్కరికి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. గతంలో వ్యవసాయం చేసే రైతులకు విద్యుత్ కనెక్షన్ కావాలి అన్న ట్రాన్స్ ఫార్మర్ కావాలన్నా గత పాలకులకు కప్పం కట్టవలసి ఉండేదని నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో అలాంటి అలవాట్లు లేవని రైతుల దగ్గర డబ్బులు వసూలు చేస్తే అధికారులకు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు, లక్ష్మీనారాయణ, దాసిరెడ్డి, మద్దనకుంటప్ప, జడ్పిటిసి సభ్యులు మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి స్వామి వ్యవసాయ రైతులు,కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు తీరు మార్చుకోండి

**- ఎంపిపి పెద్దన్న, ప్రజా ప్రతినిధులు**



మాట్లాడుతున్న ఎంపిపి పెద్దన్న

**బెలుగుప్ప, ఏప్రిల్ 25 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సాధారణ సర్వసభ్య సమావేశంను నిర్వహించారు. ఎంపిపి పెద్దన్న, ప్రజా ప్రతినిధులు సమావేశానికి, సమయానికి ప్రతి ఒక్కరు హాజరు కావాలని, హాజరు కానివారిపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేస్తామని అధికారులకు తెలియజేశారు. ఈ సమావేశానికి ముఖ్య అధ్యక్షులుగా ఎంపిపి పెద్దన్న ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూ.. మండలంలో ఈదురు గాలులు, వర్షాలకు 357 ఎకరాల మొక్కజొన్న నష్టం వాటిల్లిందని, 20 హెక్టార్లు అరిట, 8 హెక్టార్లు మామిడి, 1.2హెక్టార్ల వరినష్టం వాటిల్లిందని ఈనివేదికలను ఉన్నతాధికారులకు తెలియజేస్తామని వ్యవసాయ అధికారి తెలిపారు. రబిపంటకు బెలుగుప్ప మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, ఇన్‌పుట్ సబ్సిడి కూడా త్వరలో అందజేస్తామని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కార్తిక్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని



మాట్లాడుతున్న అధికారులు

మంత్రి పయ్యావులకేశవ్ 9వ తేదిన ప్రారంభించారని, ఈ ఆరోగ్య కేంద్రానికి 6 ఎకరాల స్థలం ఉండటం జిల్లాలో ఎ క్కడా లేదని, వచ్చిన వారికి వైద్య సేవలు నిర్వహిస్తామని తెలిపారు. గృహనిర్మాణానికి 1137ఇండ్లు మంజూరు అయ్యాయని, ప్రతిఒక్కరు ఇళ్లనిర్మించుకోవాలని గోపిచంద్‌నాయక్ తెలిపారు. నిలిచిపోయిన ఇండ్లకుకూడా బిల్లులు మంజూరు చేస్తామని తెలిపారు. మండలంలో 10వ తరగతి ఉత్తీర్ణత శాతం 60శాతం వచ్చిందని మండల విద్యాధికారి మల్లారెడ్డి తెలిపారు. ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్ పాఠశాలలకు సంబంధించిన యాక్షన్ ప్లాన్‌ను తయారు చేసే విధంగా ఆర్థిక శాఖ మంత్రి ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపినట్లు తెలిపారు. అందులో భాగంగా మహిళా సంఘాలు కూడా అనేక లోన్లు ఇవ్వడం జరిగిందని, ఏపిఎం సురేఖ తెలిపారు. రెవెన్యూ అధికారి సురేఖ మాట్లాడుతూ.. 30వ తారీఖువరకు ప్రతికుటుంబంలో ఉన్నసభ్యులు ఈకెవైసిని చేయించుకోవాలని లేనిచో బియ్యం రావడం కుదరదని తెలిపారు. ఇంతకు ముందు తహశీల్దారు కార్యాలయంలో పనిచేస్తున్న డిప్యూటీ తహశీల్దారు హుస్సేన్ పీరా కీర్తి గ్రామానికిచెందిన విఆర్ఏ యశ్వత్‌కుమార్‌నుంచి 3లక్షలుఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి ఆఅధికారి ఆర్డర్‌కాపీఇచ్చాడని అతనిపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎంపిడిఓ లక్ష్మినారాయణ, వ్యవసాయ అధికారి పృత్వుసాగర్, ఏపిఎం సురేఖ, ఏపిఓ మురళీకృష్ణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సురేఖ, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, పంచాయితీ సర్పంచులు, వైస్ ఎంపిపి రేఖమ్మ, ఎంపిటిసిలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాలు విజ్ఞాన భాండాగారాలు - డివిఈవో ఎం.వెంకటరమణ నాయక్

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

పుస్తకాలు విజ్ఞాన భాండాగారాలని వాటిని పఠించడం ద్వారా ప్రజలకు ఎంతో ఉపయోగమని డిస్ట్రిక్ట్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎం.వెంకటరమణ నాయక్ అన్నారు. జన విజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుస్తక వారోత్సవాలలో భాగంగా మూడవరోజు పిటిసి గ్రౌండ్ ముఖద్వారం వద్ద ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ..ఒక్క పుస్తకం లక్ష మెదుళ్లకు పదును అని కాళోజి రావు అన్నట్లు తెలిపారు. పుస్తకాలు ఇచ్చే విజ్ఞానం అపారమైనదని చీకట్లో నుంచి వెలుగులోకి తెచ్చే చిరు దీపం ఏదైనా ఉందంటే అది ఒక పుస్తకం మాత్రమేనని, అన్ని రంగాలలో సంపూర్ణమైనటువంటి అభి .వృద్ధి సాధించుటకు అది ఎంతో ఉపయోగపడుతుందని, పుస్తకాలము మనము ఎంత చదివితే అంత విజ్ఞాన సమపార్జన సమకూరుతున్నదని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. వేసవి సెలవులు అయినందువల్ల తల్లిదండ్రులు పిల్లలకు విలువైన పుస్తకాలను చదివే అలవాటు చేయించాలని జెవివి రాష్ట్ర నాయకులు సాకె భాస్కర్ తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆత్మకూరు జూనియర్ కాలేజ్ లైబ్రరియన్ రంగయ్య, ఉపాధ్యాయులు విరూపాక్షి, సంజీవ్ కుమార్ జెవివి నగర అధ్యక్ష కార్యదర్శు లు ఎం.రామిరెడ్డి, కె.వీరరాజు నాయకు లు తిరుపాలు, ప్రసాద్ రెడ్డి, ప్రసాద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డివిఈఓ ఎం.వెంకటరమణ నాయక్

## శ్రీ కనకదాస ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా కురుబ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థిని విద్యార్థులకు ఒక సదావకాశం కల్పిస్తున్నట్లు కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు ఆర్వేటి పద్మావతి, ప్రధాన కార్యదర్శి మంగలకుంట నాగరాజు, కోశాధికారి అట్టే ఓబులేసు సంయుక్తంగా పత్రికా ప్రకటన విడుదల చేశారు.

ఈ ఏడాది పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి శ్రీ కనకదాస ప్రతిభా పురస్కారాలను ప్రధానం చేయనున్నట్లు అర్హత ఆసక్తి కలిగిన వారు మే 5వ తేదీ లోపు దరఖాస్తులను శ్రీ కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం, కనకదాసు కళ్యాణమండపం, గుత్తి రోడ్డు అనంతపురం చిరునామాకు పంపాలని తెలిపా రు. పదవ తరగతిలో 500ఆ పైన మార్కులు సాధించిన ప్రభుత్వ, 550పైగా మార్కులు సాధించిన ప్రైవేట్ పాఠశాలలో చదివిన వారు అర్హులు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 400 పైన మార్కులు సాధించిన ప్రభుత్వ, 420పైగా మార్కులు సాధించిన ప్రైవేట్ కళాశాలలో చదివిన వారు అర్హులు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 850 పైన మార్కులు సాధించిన ప్రభుత్వ, 900 పైగా మార్కులు సాధించిన ప్రైవేట్ కళాశాలలో చదివిన వారు అర్హులని వారు తెలిపారు. మరిన్ని వివరాలకు 9440705 625, 949336896, 9989742323, 9440455836 నెంబర్లకు సంప్రదించాలని వారు సూచించారు.

## ఏ.ఎఫ్.ఎకాలజీ సెంటర్‌లో నిరుద్యోగ యువతీ, యువకులకు కంప్యూటర్ శిక్షణ, ఉద్యోగ అవకాశములు

అనంతపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక ఏ.ఎఫ్.ఎకాలజీ సెంటర్‌లో 45 రోజులపాటు నిరుద్యోగ యువతీ, యువకులకు బేసిక్ కంప్యూటర్ స్కిల్స్, ఎంఎస్ ఆఫీస్, బేసిక్ ట్యాలీ, లైఫ్ స్కిల్స్, వర్క్‌ప్లేస్ ఎథిక్స్, బేసిక్ స్పోకెన్ ఇంగ్లీష్, కస్టమర్ రిలేషన్ సిప్ స్కిల్స్ కోర్సులలో నిరుద్యోగ యువతీ, యువకులకు అత్యుత్తమ నాణ్యమైన నైపుణ్య శిక్షణ ఉపాధి అవకాశములు కల్పించడం జరుగుతుందని ఏఎఫ్. ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ వైవి.మల్లారెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. కోర్సు వ్యవధి 45 రోజులని, 20-25 సంవత్సరాల వయస్సు గల వారు అర్హులని, ఇంటర్మీడియట్ పాస్, డిప్లొమో పాస్, డిగ్రీ పాస్/ఫెయిల్, ఇంజనీరింగ్ పాస్/ఫెయిల్ ఉండవచ్చన్నారు. ప్రతి విద్యార్థికి శిక్షణాకాలం నందు మధ్యాహ్న భోజనం ఉచితమన్నారు. ఏ.ఎఫ్. ఎకాలజీ సెంటర్ ఆధ్వర్యంలో శిక్షణ పూర్తయిన తదనంతరం ప్రతి విద్యార్థికి ఉచితముగా సర్టిఫికేట్ ఇవ్వబడుతుందని, శిక్షణానంతరం ప్రతి విద్యార్థికి 100 శాతం వివిధ సంస్థల లో ఉద్యోగ అవకాశములు పొందుట కొరకు సహకారం కల్పించబడునని తెలి పారు. ఆసక్తి కలవారు శిక్షణ కేంద్రం ఏ.ఎఫ్.ఎకాలజీ సెంటర్, ఉప్పరపల్లి రోడ్డు, ఆర్.డి.టి. స్టేడియం ఎదురుగా, అనంతపురము, నేరుగా సంప్రదించవచ్చని, మే 1 నుంచి బ్యాచ్ నూతన బ్యాచ్‌కు శిక్షణ ప్రారంభం అవుతుందని తెలిపారు. మరిన్ని వివరములకు సెల్ నెంబర్ 73969 50345లో సంప్రదించవచ్చని, కావున నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ శిక్షణా కార్య క్రమాలను వినియోగించుకొని ఉపాధి అవకాశములు పొందవలసిందిగా కోరారు.

## బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో వరల్డ్ మలేరియా డే

అనంతపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక రుద్రం పేట పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో శుక్రవారం వరల్డ్ మలేరియా డే సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో మలేరియా వ్యాధిపై అవగాహన కల్పించేందుకు విశిష్ట కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు గ్రామాల్లో అవగాహన ర్యాలీ నిర్వహించి, మలేరియా లక్షణాలు, వ్యాప్తి విధానం, నివారణ చర్యలపై ప్రజల్లో చైతన్యం కల్పించారు. అనంతరం కాలేజ్ ఆవరణలో విద్యార్థులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మలేరియాపై విజ్ఞానాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్ర మం ప్రజారోగ్యంలో విద్యార్థుల పాత్రను స్పష్టంగా వెల్లడించింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన కాలేజ్ చైర్మన్ పల్లె వెంకట్ కృష్ణ కిషోర్ మాట్లాడుతూ.."విద్యార్థులు చూపిన సేవా భావం అభినందనీయం అన్నారు. వారు తీసుకున్న సామాజిక బాధ్యత ఇతరులకు ప్రేరణ కలిగించేలా ఉంది," అని ప్రశంసించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.వి.శ్రీ ధర్, కోఆర్డినేటర్ డా.వెంక టనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సుధాకర్, అధ్యాపకులు రాజేంద్ర ప్రసాద్, వెంకటేశ్ నాయక్ గార్లు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో సామాజిక బాధ్యతను పెంపొం దిస్తూ, ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచే దిశగా ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు.




మలేరియా డే సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

నగరంలోని గుత్తి రోడ్డులో ఉన్న 72/6 సర్వే నంబర్ గల భూమిని ఒక వ్యక్తి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని బాధితులు బండి దీక్షిత్, బండి చంద్రశేఖర్, మురళి మోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటిష్ పాలనలో తమ ముత్తాతలకు బతుకుతెరువు కోసం అప్పటి ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. స్వాతంత్ర్యానంతరం తమ ముత్తాతల సంతానం ఆ భూమిని భాగ పరిష్కారం చేసుకుందని స్పష్టం చేశారు. 72/6 సర్వే నంబర్ గల భూమిపై సంబంధిత వ్యక్తి తండ్రి గతంలో కోర్టుకు వెళ్లినా.. ఆ భూమికి సంబంధించి ఎలాంటి డాక్యుమెంట్స్ వారి వద్ద లేకపోవడంతో.. సివిల్ కోర్టు తమకు అనుకూ లంగా తీర్పునిచ్చిందని స్పష్టం చేశారు. అయితే సివిల్ కోర్టు తీర్పును పక్కనపెట్టి.. సదరు వ్యక్తి 2024లో మరోసారి రెవెన్యూ కోర్టుకు వెళ్లారని తెలిపారు. సివిల్ కోర్టు ఇచ్చిన తీర్పును పక్కనపె ట్టి.. డీఆర్వో మలోల అతనికి అనుకూలంగా తీర్పునిచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే డీఆర్వో మలోలపై చర్యలు తీసుకొని, భూక బ్జాకు పాల్పడిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని బండి దీక్షి త్, బండి చంద్రశేఖర్, బండి మురళి మోహన్ డిమాండ్ చేశారు.




మాట్లాడుతున్న బాధితులు

## మలేరియా అంతం మనతోనే - డాక్టర్ శంకర్‌నాయక్

శింగనమల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మలేరియా అంతం మనతోనే అనే నినాదంతో తరిమెల వైద్యాధికారి డాక్టర్ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మలేరియా వ్యాధి గురించి ప్రజలకు అవగా హన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. మలేరియా, డెంగ్యూ వంటి ప్రాణాంతక జబ్బులు వస్తాయని, దోమలను ఎదుర్కోవాలని సరైన మందు, అవగాహన కలిగి ఉండటమే ముఖ్యమన్నారు. వారానికి ఒకసారి నీటిని పారబోసి నీటి తొట్టెలను గంట ఆరబెట్టాలన్నారు. అందువల్ల దోమల లార్వాలు చనిపోతా యన్నారు. ఇలా ప్రతి ఒక్కరు వారానికోసారి డ్రైడే పాటిస్తే దోమల లార్వాలు చనిపోయి దోమల వృద్ధి తగ్గు తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ గంగాధర్, సూపర్‌వై జర్ అశ్వర్థనారాయణ, ఆరోగ్య కార్య కర్తలు నాగరాజు, భారతి, మో హనమ్మ, పద్మజ, శైలజా, ఆశా బి, వరలక్ష్మి, ఈశ్వరమ్మ, శ్రీలక్ష్మి, ఆశా కార్యకర్తలు, కాంతమ్మ, వెంకటమ్మ, మంజుళ, వెంకట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



: ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య సిబ్బంది

## మలేరియా నిర్మూలనకు సమిష్టిగా కృషి చేద్దాండి యం హెచ్ ఓ డా ఈ భ్రమరాంబా దేవి

అనంతపురం వైద్యం ఏప్రిల్ 25 ప్రభాతవార్త

మలేరియా నిర్మూలనకు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ భ్రమరాంబా దేవి అన్నారు ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మలేరియా విభాగం అధికారి ఓబులు ఆధ్వర్యంలో నిర్వహించిన మలేరియా నిరోధక ర్యాలీని ఆమె జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మలేరియా వ్యాధి నిర్మూలనకు తీసుకొనవలసిన జాగ్రత్తల , చేపట్టవలసిన చర్యల గురించి చెప్పారు. 2030 సంవత్సరం నాటికి మలేరియా వ్యాధిని నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు ఇప్పటినుండే కృషి చేయాలని తెలియజేశారు.జిల్లా మలేరియా అధికారి ఓబులు మాట్లాడుతూ ఫ్రైడే డ్రైడే,వెక్టర్ కంట్రోల్ హైజిన్ కార్యక్రమాలను చక్కగా నిర్వహించి ప్రజలకు దోమలు పుట్టకుండా, కుట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విస్తృత అవగాహన కల్పించినట్లయితే దోమల వల్ల వచ్చే జబ్బుల నుండి రక్షణ కలుగుతుందని తెలిపారు. మలేరియా అవగాహన ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి ప్రారంభమై తెలుగు తల్లి విగ్రహం వరకు సాగి అక్కడి నుండి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వరకు వచ్చి మానవహారంగా ఏర్పడి మలేరి యా నివారణ పై నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి నారాయణస్వా మి, నర్సింగ్ హోమ్స్ అసో సియేషన్ వైస్ ప్రసిడెంట్ ,డా అంజనకుమార్ కోడె , సహాయ మలేరియా అధి కారి సత్యనారా యణ, ఇంచార్జ్ డెమో త్యాగరా జు, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, మలేరియా విభాగం సబ్ యూనిట్ అధికారులు,సూపర్వైజర్లు, సిబ్బంది, ప్రభుత్వ, ప్రైవేటు నర్సింగ్ కళాశాలల విద్యార్థినులు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



మలేరియా నివారణ ర్యాలీని ప్రారంబిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

## ఉగ్రదాడి మృతులకు సంతాప సూచకంగా మానవహారం

అనంతపురం వైద్యం ఏప్రిల్ 25 ప్రభాతవార్త

జమ్ము కాశ్మీర్ ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి సంతాపకంగా జనసేన జిల్లా ఇన్చార్జి ఆహుడా చైర్మన్ టిసి వరుణ్ ఆధ్వర్యంలో సప్తగిరి సర్కిల్లో మానవహారం నిర్మించారు. సందర్భంగా వరుణ్ మాట్లాడుతూ... దేశ సమగ్రత శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలను ఎన్డీఏ ప్రభుత్వం సహించదన్నారు. ప్రపంచమే ఊహించని రీతిలో గుణపాఠం చెప్పి తీరుతామన్నారు. ఈ దుర్ఘటనలో మృతిచెందిన ప్రతి కుటుంబానికి ఎన్డీఏ ప్రభుత్వం పండగ నిలుస్తుంది అన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, కార్యక్రమాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవాని రవి కుమార్, రాయలసీమ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, జిల్లా కార్యదర్శిలు సంజీవ రాయుడు, కిరణ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శిలు జయమ్మ, అవుకు విజయకుమార్, నగర ఉపాధ్యక్షుడు జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, హిమామ్ హుస్సేన్, శ్రీ పెండ్యాల చక్రపాణి, చోటు, నగర కార్యదర్శులు విశ్వనాథ్, లాల్ స్వామి, కుమ్మర మురళి, సంపత్, వల్లంశెట్టి వెంకటరమణ, నగర సహాయ కార్యదర్శి ఎట్టికంటి హరీష్, కార్యక్రమాల కమిటీ సభ్యులు సంతోష్, మధు, చిన్న వీర మహిళలు అనసూయ, దాసరి సరిత, మంజుల, శరణ్య నాయకులు చిరు, మధుసూ దన్, వెంకటసాయి, హరికృష్ణ, హిద్ధూ, రమణ, ప్రసాద్, హరి, వంశీ, చిన్న తదితరులు పాల్గొన్నారు.



మానవహారం నిర్మించిన జనసేన నాయకులు

## సమాచార హక్కు చట్టం పై ఎక్సైజ్ శాఖ అధికారులకు అవగాహన సదస్సు

అనంతపురం వైద్యం ఏప్రిల్ 25 ప్రభాతవాస్తమాచార హక్కు చట్టంపై ఎక్సైజ్ శాఖ అధికారులకు అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో పారదర్శకతతో బాధ్యతాయుతమైన అందించడమే సమాచార హక్కు చట్టం యొక్క ఉద్దేశం అని పేర్కొన్నారు. పౌర సమాచార అధికారి రేవతి సహాయ పౌరసర సమాచార అధికారి రత్న శిరోమణి లు ఎక్సైజ్ శాఖ సిబ్బందికి సమాచార హక్కు చట్టంపై ఉన్న సందేహాలు,సమస్యల పై అవగాహన కల్పించారు.



ఎక్సైజ్ శాఖ అధికారులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## ప్రతి ప్రాణం ఒక మిస్సైల్స్ గా మారి పాకిస్తాన్ అంతమొందిస్తుంది

అనంతపురం కల్చరల్ ఏప్రిల్ 25 ప్రభాతవార్త

కాశ్మీర్లో ప్రాణాలు కోల్పోయిన భారతీయుల ఒక్కొక్క ప్రాణం మిసైల్స్ గా మారి పాకిస్తాన్ నామరూపాలు లేకుండ్గా చేస్తుంది అని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు తాళంకి వెంకటరత్నమయ్య అన్నారు. నగరంలోని టవర్ క్లాక్ కూడలి వద్ద కాశ్మీరులోని పహల్గాం ఉగ్రవాది దాడిలో మరణించిన వారికి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు తాళంకి వెంకటరత్నమయ్య, ఉపాధ్యక్షులు వెంకటరమణ బాబు, జిల్లా కార్యదర్శి కిషోర్ నాయుడు, విశ్వనాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటరత్నమయ్య మాట్లాడుతూ ఆది నుండి ముష్కర్లు భారతదేశంపై దాడి చేస్తున్న శాంతి స్వభావంతో ఉండడం జరిగింది. పాకిస్తాన్ వాళ్లు పాము లాంటివాడు. పాములు పెట్టిన గుడ్లను తానే తినేసినట్లుగా వాళ్లను వాళ్లను చంపుకుంటూ మానవత్వం లేనటువంటి వాళ్లు. కాశ్మీర్లో చనిపోయిన ప్రతి ఒక్కరి ఆత్మ ఒక మిసైల్ గా మారి పాకిస్తాన్ భూమండలంపై లేకుండా చేస్తుంది. ప్రధానమంత్రి మోడీ ఏరియల్ సర్వే ద్వారా మన సత్తా ఒకసారి చాటారు. నది జలాలను బందు చేసి పాకిస్తాన్ నాశనానికి నాంది చేశారు. భారతీయులందరూ ఒక్కటై తిరగబడితే ప్రపంచ పటములో ఉండదు. భారతదేశంలో ఉన్న పాకిస్థాన్ లను మొదట తరిమివేయాలని ప్రధానమంత్రి అందరి సీఎం లకు సూచించడం జరిగింది అన్నారు. భారతదేశంలో ఒక్క ముష్కరుడు కనపడ కుండా చేయాలి. రాయచోటిలో జరిగిన సంఘటనలు ఇవన్నీ ప్రతి హిందువు గుర్తుంచుకొని వారిని తరిమికొట్టాలని పిలుపు నిచ్చారు. అనంతరం చనిపో యిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పల్లె చంద్రశేఖర్ రెడ్డి, ఓలేటి రత్నమయ్య ప్రదీపు ,సోమశేఖర్ నాగేంద్ర ప్రసాద్, హిమకర్వి, శ్వేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




నివాళులు అర్పిస్తున్న విశ్వహిందూ పరిషత్ సభ్యులు

## నగరంలో చెత్త కుప్పలకు నిప్పు పెట్టొద్దు

### రెగ్జిన్ షాపు యజమానులకు నోటీసులు జారీ చెయ్యండి - నగర కమిషనర్ బాలస్వామి

అనంతపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

నగర కమిషనర్ బి బాలస్వామి పారిశుధ్య పనుల రోజువారి పర్యవేక్షణలో భాగంగా శుక్రవారం సంగమేష్ నగర్, మరువకొమ్మ కాలనీ, బోయ వీధి, అశోక్ నగర్, డ్రైవర్స్ కాలనీలలో డోర్ టు డోర్ చెత్త కలెక్షన్ తనిఖీ చేయడం జరిగింది ప్రధానంగా నగరంలో ఎక్కడ చూసిన చెత్త కుప్పలకు మంటలు పెట్టడం వల్ల హానికరమైన వ్యా ధులు గురి అయ్యే అవకాశం ఉన్నది. కావున ప్రతి ఒక్క కార్మికుల గుర్తించుకోవాల్సి న విషయం. నగరంలో ఉన్న రెగ్జిన్ షాపుల యజమానులకు నోటీస్లు జారీ చేయాలని ఇన్చార్జి హెల్త్ ఆఫీసర్ కు చెప్పడం జరిగింది. అదేవిధంగా అందరూ శానిటేషన్ సెక్రటరీలకు కూడా ఆదేశించారు. నగరంలో వ్యాపార సముదాయాలు వద్ద కచ్చితంగా డస్ట్ బిన్ ఏర్పాటు చేసుకోవాలి. నగరంలో అన్ని డివిజన్లో డోర్ టు డోర్ చెత్త కలెక్షన్ వంద శాతం జరగాలిముఖ్యంగా నగర ప్రజల సహకారం ఉంటేనే డోర్ టు డోర్ వందసాతం పూర్తి చేయగలము అన్నారు కమిషనర్. తర్వాత అన్నా క్యాంటీన్ బళ్లారి రోడ్డు నందు ఉదయం అల్పాహారం పంపిణీని పరివేక్షించాడు. అన్న కాంటీన్ లో టిఫిన్ చేస్తున్న ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగింది ముఖ్యంగా ప్రతిరోజు పెట్టే ఫలహారం కానీ మధ్యాహ్నం భోజనం కానీ రుచికరంగా ఉన్నాయా అడిగి తెలుసుకోవడం జరిగింది. అన్నా క్యాంటీన్ల నందు పరిసరాలు పరిశుభ్రంగా మరియు ఆహార నాణ్యతను పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెల్త్ ఆఫీసర్ బి ఎల్ నరసింహులు,శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటేష్, నల్లప్ప, శానిటేషన్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.



శానిటేషన్ అధికారులను హెచ్చరిస్తున్న కమిషనర్

## అపుస్మా నేతలకు ఘన స్వాగతం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

అనంతపురంకు మొట్ట మొదటిసారిగా విచ్చేసిన అపుస్మా రాష్ట్ర అధ్యక్షులు తులసి విష్ణు ప్రసాద్, అపుస్మా అడ్వైజర్ మస్తాన్‌రావుకి అపుస్మా ఆఫీస్‌లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పాల్గొనడం జరిగింది. ఇందులో భాగంగా శిగిని సెక్షన్ 12.1 (సి) సంబంధిచి కొన్ని సూచనలు సలహాలు సభ్యులకు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం కు విచ్చేసిన» APUSMA నాయకులు స్టేట్ కోఆర్డినేటర్ కె.పు ల్లారెడ్డి, స్టేట్ నాయకులు ఎం. నాగరాజు గారు, జిల్లా గౌరవాధ్యక్షులు నాదు, జిల్లా అధ్యక్షులు కె.సుబ్బరెడ్డి గారు, జనరల్ సెక్రటరీ ఎస్. రవిశంకర్ ప్రసాద్ గారు, రామచంద్ర రెడ్డి, సూర్య నారాయణ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శశి భూషన్, అన్వర్ , శ్రీనివాస రెడ్డి, నార్పల శ్రీనివాస్, మోహన్ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.



అపుస్మా నేతలను సన్మానిస్తున్న దృశ్యం

## అమ్మవారి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే





ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రామగిరి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

మే నెల, 14, 15, 16 వ తేదీలలో నిర్వహిస్తున్న నసనకోట దుర్గమ్మ అమ్మ వారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ సిబ్బంది తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధిలో భాగంగా పలు రకాలుగా ఉత్సవాలకు సంబంధించి ఏర్పాట్లలో భాగంగా జరుగుతున్న నేపథ్యంలో ఎ మ్మెల్యే పరిటాల సునీత శు క్రవారం పరిశీలించి సూచనలు సలహాలు తెలియజేశారు.

## మలేరియా అంతం మనతోనే సాధ్యం

### - వైద్య సిబ్బంది సూపర్వైజర్ ఏ.రవీంద్ర

కూడేరు, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలోని కూడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియా అంతం మనతోనే సాధ్యం కావాలని వైద్య అధికారి సాహితి తెలియజేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవంపై ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ వంటి ప్రాణాంతక జబ్బులు వస్తాయి, దోమలను ఎదుర్కోవాలంటే సరైన ముందు అవగాహన కలిగి ఉండటమే మన ఇంటిలోని తొట్టిలో పురుగులు మాదిరి కనిపించేవి దోమల లార్వా ఏడు రోజుల్లో అవి దోమగా మారి పోతాయి, వారానికి ఒకసారి నీటిని పారపోసి ఒక గంట ఆరబెట్టుకుంటేనే దోమలు చనిపోతాయి. లేదంటే అవి అలాగే ఉండిపోతాయని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటిస్తే దోమల లార్వా చని పోయి దోమలవృద్ధి అరికట్టవచ్చు అని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సూపర్వైజర్ ఏ.రవీంద్ర, ఎం.యశోద, హెల్త్ సూపర్వైజర్ సంఘ, ల్యాబ్ టెక్నీషియన్ వేణుగోపాల్, ఫార్మాసిస్ట్ ఏ.శివప్రసాద్, హెల్త్ అసిస్టెంట్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

## పహల్గాం ఉగ్రదాడి బాధితులకు నివాళి అర్పించిన బచ్చన్‌ప్లే స్కూల్

అనంతపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త బ్యూరో

పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి లో ప్రాణాలు కోల్పోయిన నిరప రాధులకి గౌరవంగా, అనం తపురం రామ్‌నగర్‌లోని బచ్చన్ ప్లే స్కూల్‌లో దీపోత్సవ కార్యక్ర మం నిర్వహించారు. స్కూల్ చైర్మన్ దాదా గాంధీ నేతృత్వం లో, సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఒక్కొక్కరుగా దీపాలు వెలిగిస్తూ, మౌనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ప్రత్యేకంగా బ్యానర్‌ను ఏర్పాటు చేసి, జాతీయ జెండాను సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ దాదా గాంధీ మాట్లాడుతూ..ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. అమాయకుల ప్రాణాలు కోల్పోయిన ఈ దుర్ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు మరియు గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి, దేశంలో శాంతి పరిరక్షించబడాలని ప్రార్థనలు చేశారు.



కొవ్వొత్తులతో నివాళులు తెలుపుతున్న బచ్చన్ ప్లేస్కూల్ విద్యార్థులు

## కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఆకస్మిక తనిఖీ

### - బిసి కార్పోరేషన్ ఇడి సుబ్రహ్మణ్యం

శింగనమల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మహిళల కుట్టు శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం బిసి కార్పొరేషన్ ఈడి సుబ్రహ్మ ణ్యం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మహిళ లు 60 మంది శిక్షణ తీసు కోవాల్సిన సమయంలో కేవలం 8 మంది మాత్రమే మహి ళలు ఉన్నారని ఆయన తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారన్నారు. మహిళలకు కుట్టు శిక్షణపై అవగాహన కల్పించాలని అలాగే కుట్టు శిక్షణకు వచ్చే మహిళలకు కనీస సౌకర్యాలు మంచినీరు సదుపాయం కల్పిస్తూ వేసవి కాలం అయినందున వారికి ఫ్యాన్ సౌకర్యం కచ్చితంగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయం పరిపాలన అధికారి నాగభూషణరెడ్డి, నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ, ఈఓఆర్డి వెంకటలక్ష్మి, టిడిపి నాయకులు సి.వెంకటేష్, చిన్న జలాలపురం సుధాకర్, డిజిటల్ అసిస్టెంట్ మధుసూధన్ తదితరులు పాల్గొన్నారు.



కుట్టు శిక్షణ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం

## క్రీడల్లో సత్తాసాటిన 14వ బెటాలియన్

బుక్కరాయసముద్రం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ సిబ్బందికి రేంజ్ వైజ్ క్రీడలు కర్నూల్ జిల్లాలో నిర్వహించారు. ఇందులో కర్నూల్ జిల్లా రెండవ పటాలము ఎస్‌పి క్యాంపు నందు క్రీడలు నిర్వహించడం జరిగింది.ఈ క్రీడల్లో అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండల పరిదిలోని జంతులూరు గ్రామ సమీపంలో ఉన్న 14వ బెటాలియన్ పోలీస్ సిబ్బంది బాస్కెట్ బాల్,క్రికెట్ మ్యాచ్‌ల్లో కర్నూల్ జిల్లా రెండవ పటాలము టీం పై 14వ బెటాలియన్ పోలీసు సిబ్బంది టీం విజయం సాదించటం జరిగింది. అనంతరం కర్నూల్ రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్ చేతులమీదుగా కప్పుతీసు కోవడంజరిగింది.



కప్పుతో 14వ బెటాలియన్ పోలీసు క్రీడాకారులు

## దోమకాటువల్ల ప్రాణాంతక జబ్బులు వస్తాయి జాగ్రత వైద్యాదికారిని డాక్టర్ తహేరున్నిసా

బుక్కరాయసముద్రం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

దోమ కాటువల్ల మలేరియా, డెంగ్యూవంటి ప్రాణాంతక జబ్బులు వస్తాయని వైద్యాధికారి డాక్టర్ తహేరున్ని సా అన్నారు. శుక్రవారం బుక్క రాయసముద్రం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోని వైద్యాదికారి డాక్టర్ తహేరున్నిసా,సిహెచ్ఓ మోహన్‌రావు ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం పై ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ దోమలు ఎదు ర్కొవాలంటే వాటిపై అవగాహన కల్గిఉండాలన్నారు.మన ఆరోగ్యం మనచే తుల్లో ఉంది. మన ఇంటిలోని నీటి తొట్టెలో పురుగులు మాదిరి కనిపించేవే దోమల లార్వా 8 రోజుల్లో అవి దోమగా మారుతాయి.వారానికి ఒక్కసారి నీటిని పారబోసి 1 గంట సేపు ఆరబెట్టితే దోమలు చనిపోతా యన్నారు. లేదంటే అవి అలాగే ఉండిపోతాయి.ఇలా ప్రతి ఒక్కరు వారానికి ఒకసారి డ్రైడే పాటిస్తే దోమలు పూర్తిగా నాశనం అవుతాయ న్నారు.ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది చెన్నమ్మ, నాగలక్ష్మిమ్మ, ఫాతిమా, సత్య నారాయణ శాస్త్రి, జానీ రాజ్, శ్రీనివాసులు, ధనుంజయ్య, నాగరాజుఆ నంద్,మహిళ ఆరోగ్య కార్యకర్తలు ఆదినారాయణమ్మ, రాజేశ్వ రి,నాగేంద్ర మ్మ, లక్ష్మిదేవి,వరలక్ష్మి,ఆశా కార్యకర్తలు వాణి,లక్ష్మిప్ర సన్న,ముత్యాలమ్మ తదితిరులు పాల్గొన్నారు.



మలేరియా దినోత్సవం సందర్బంగా ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది.

## పహల్గాం ఉగ్రవాద దాడి పిరికి పందె చర్య

### - జనసేన పార్టీ ఇన్‌చార్జ్ సాకే మురళీ కృష్ణ

శింగనమల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

జమ్ము కశ్మీర్ ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు టిసి.వరుణ్ సూచన మేరకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ సాకే మురళీకృష్ణ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రంలోని రామాలయం వద్ద నుంచి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి మానవ హారం ఏర్పడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి సొప్ప చంద్ర, బ్రహ్మణ పురుషోత్తంరెడ్డి, డి.కృష్ణమూర్తి, సాయి శంకర్, రామాంజినాయక్, మాధవ, రామాంజినేయులు, ఖాదర్‌వలి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న జనసేన పార్టీ నేతలు

## పహల్గాం ఉద్యోగులకు మాదిగ ఉద్యోగుల నివాళి

శింగనమల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతంలో పాకిస్తార్ ఉగ్రవాదులు జరిపిన దాడిలో మృతి చెందిన భారతీయులకు శుక్రవారం ఎంఈఎఫ్, ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతిని ప్రకటించారు. ఈ సం దర్భంగా ఎమ్మార్పిఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిన్నాజలాలపురం ఓబులేసు మాదిగ మాట్లాడుతూ.. పహల్గాంలో పాక్ ఉగ్రవాదులు తుపా కులతో భీకర దాడులు జరిపి 28 మంది భారతీయులను హతమార్చడం తీవ్రంగా ఖండించారు. మరోసారి దాడులకు పాల్పడకుండా కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు నల్లప్ప, కోశాధికారి డా.రాము, ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

